

హైదరాబాద్ వార్త




# ఘనంగా క్రిస్మస్ వేడుకలు

## -చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేసిన క్రైస్తవులు

**హైదరాబాద్, డిసెంబరు 25,ప్రభాతవార్త:**
నగరంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. గురువారం ఏసుక్రీస్తు జన్మదినం సందర్భంగా గ్రేటర్‌లోని పలు ప్రాంతాల్లో చర్చీలను అందంగా అలంకరించారు. రంగురంగుల విద్యుత్ దీపాలు, క్రిస్మస్ ట్రీలు, క్రిస్మస్‌తాత పోటోలతో సిటీ అంతటా కోలాహలం నెలకొంది. ఇక ఆయా చర్చిలల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అర్థరాత్రి నుంచే కల్వరీ టెంపుల్, సికింద్రాబాద్, అబిడ్స్, బంజారాహిల్స్, మాసబ్‌ట్యాంక్ ప్రాంతాల్లోని చర్చిలల్లో ప్రత్యేక ప్రార్థనలు ప్రారంభమయ్యాయి. దీంతో చర్చీల వద్ద సందడి నెలకొంది.







# మద్యం తాగి వాహనం నడిపితే జైలుకే

- ఆరు నెలల జైలు శిక్ష తప్పదు
- 31 రాత్రి వరకు స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డ్రైవ్
- డ్రంక్ డ్రైవ్ తీరును పరిశీలించిన పోలీస్ కమిషనర్ సజ్జనార్



డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడ్డవారికి కౌన్సిలింగ్ ఇస్తున్న సీపీ సజ్జనార్, చిత్రంలో కట్టా హరిప్రసాద్ ఉన్నారు.

**జూబ్లీహిల్స్, డిసెంబర్ 25, ప్రభాతవార్త:**
మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ హెచ్చరించారు. నూతన సంవత్సర వేడుకల నేపథ్యంలో నగరంలో శాంతిభద్రతలు, రోడ్డు భద్రతను మరింత బలోపేతం చేసే దిశగా డిసెంబరు 31 రాత్రి వరకు నగర వ్యాప్తంగా స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బంజారాహిల్స్‌లోని టీజీ స్టడీ సర్కిల్ వద్ద నిర్వహిస్తున్న డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలను సీపీ సజ్జనార్ బుధవారం రాత్రి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. తనిఖీలు జరుగుతున్న విధానం, సిబ్బంది పనితీరును సమీక్షించి పలు సూచనలు చేశారు. డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడిన వాహనదారులతో మాట్లాడి, మద్యం తాగి వాహనాలు నడపడం వల్ల కలిగే ప్రమాదాలు, అనర్థాలను వివరించారు. మోతాదుకు మించి మద్యం సేవించి వాహనాలు నడిపినట్లయితే ఎలాంటి ఉపేక్ష ఉండదని సీపీ స్పష్టం చేశారు. డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడితే వాహనాన్ని సీజ్ చేయడంతో పాటు రూ.10 వేల జరిమానా, ఆరు నెలల జైలు శిక్ష విధిస్తామని హెచ్చరించారు. తీవ్రతను బట్టి డ్రైవింగ్ లైసెన్స్‌ను శాశ్వతంగా రద్దు చేసేలా రవాణా శాఖకు సిఫార్సు చేస్తామని తెలిపారు. నగర ప్రజలు బాధ్యతాయుతంగా వ్యవహరించి, ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ సురక్షిత ప్రయాణానికి సహకరించాలని పోలీస్ కమిషనర్ కోరారు. కమిషనర్‌తోపాటు పశ్చిమ మండల ఏసీపీ కట్టా హరిప్రసాద్, బంజారాహిల్స్ ఇన్‌స్పెక్టర్ సాయి ప్రకాశ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### 304 కేసులు నమోదు

నూతన సంవత్సర వేడుకల నేపథ్యంలో హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో ట్రాఫిక్ పోలీసులు తనిఖీలను ముమ్మరం చేశారు. భద్రతా చర్యల్లో భాగంగా బుధవారం నుంచి ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలను ప్రారంభించారు. డిసెంబరు 31 వరకు ఈ స్పెషల్ డ్రైవ్ కొనసాగుతుంది. తొలి రోజైన బుధవారం ఒక్కనాడే మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న 304 మంది పట్టుబడ్డారు. వీరిలో ఒక మైనర్ కూడా ఉన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వారి నుంచి 304 వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మద్యం మత్తులో వాహనాలు నడిపి తమతో పాటు ఇతరుల ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టవద్దని, పౌరులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు విజ్ఞప్తి చేశారు.

# సందర్శకులతో కిక్కిరిసిన జూపార్కు, సాలార్‌జంగ్ మ్యూజియం



సాలార్‌జంగ్ మ్యూజియంలోని గంటలు కొట్టే గడియారం వద్ద సందర్శకులు

**చార్మినార్,డిసెంబరు 25 ప్రభాతవార్త :**
క్రిస్మస్ సందర్భంగా హైదరాబాద్ పాతబస్తీలో ఉన్న నెహ్రూ జూలాజికల్ పార్కు,చారిత్రక చార్మినార్,నయాపూల్ వద్ద ఉన్న సాలార్‌జంగ్ మ్యూజియం గురువారం సందర్శకులతోకిక్కిరిసిపోయాయి.వేలాది మంది పర్యాటకులు తరలి రావటంతో ఎటువంటి ఇబ్బందులు కలగకుండ అధికారులు అన్ని వసతులు ఏర్పాటు చేశారు.క్రిస్మస్ పండుగ సందర్భంగా విద్యా సంస్థలకు సెలవులు రావటంతో జంట నగరాలతో పాటు పలు ప్రాంతాలు నుంచి వేలాది మంది సందర్శకులు పాతబస్తీలోని పర్యాటక స్థలాలను చూడటానికి తరలి వచ్చారు.హైదరాబాద్ పాతబస్తీ బహదూర్‌పుర శివారులో ఉన్న నెహ్రూ జూలాజికల్ పార్కును గురువారం 23,440 మంది సందర్శకులు తిలకించారు. జూ పార్కు అధికారులు పర్యాటకులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండ అన్ని ఏర్పాట్లు చేశారు.సందర్శకులు ఎంతో ఆసక్తితో జూ పార్కులోని జంతువులను తిలకించారు.23,440 మంది సందర్శకులు జూపార్కును సందర్శించారని జూ పార్కు క్యూరేటర్ జె.వసంత తెలిపారు.నయాపూల్ మూసీనది ఒడ్డున ఉన్న సాలార్‌జంగ్ మ్యూజియంను పది వేల మంది సందర్శకులు సందర్శించారని మ్యూజియం కీపర్ డాక్టర్ నాయక్ తెలిపారు.సాలార్‌జంగ్ మ్యూజియంలోని అరుదైన కళాఖండాలను పర్యాటకులు తిలకించారు.చార్మినార్‌ను ఐదు వేల మంది సందర్శకులు సందర్శించారు.కాగా హైదరాబాద్ పాతబస్తీకి వేలాది మంది సందర్శకులు తరలిరావటంతో పర్యాటక రంగ స్థలాలు కిక్కిరిసిపోయాయి.



జూపార్కులో ఖడ్గమృగాన్ని తిలకిస్తున్న సందర్శకులు

# బుక్‌ఫెయిర్ బాలోత్సవంలో ఆకర్షిస్తున్న బాలల నృత్యాలు

పుస్తకావిష్కరణలు, కవిసమ్మేళనాలతో 7వ రోజు హైదరాబాద్ బుక్‌ఫెయిర్



పసునూరి పంచ్ కావ్యాన్ని ఆవిష్కరిస్తున్న ఘంటా చక్రపాణి తదితరులు

**ముషీరాబాద్, డిసెంబర్ 25, ప్రభాతవార్త:** లోయర్‌ట్యాంక్‌బండ్‌లోని ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహిస్తున్న 38వ హైదరాబాద్ బుక్‌ఫెయిర్‌లో బాలానందం ఆధ్వర్యంలో అనిశెట్టి రజిత వేదికపై బాలలు ప్రదర్శించిన నృత్యాలు సందర్శకులను విశేషంగా ఆకర్షించాయి. గురువారం బుక్‌ఫెయిర్ 7వ రోజు క్రిస్మస్ సందర్భంగా సెలవుదినం కావటంతో బుక్‌ఫెయిర్ ప్రాంగణం సందర్శకులతో నిండిపోయింది. త్రైలోక్యం ఆర్ట్స్, ప్రగతి విద్యానికేతన్ విద్యార్థులు నెమలి భళా పేరుతో మయూరాలను మరిపించే విధంగా నృత్యాలు చేశారు.

**బుక్‌ఫెయిర్‌ను సందర్శించిన హైకోర్ట్ జడ్జి కాజ శరత్:** గురువారం సాయంత్రం బుక్‌ఫెయిర్‌ను తెలంగాణ హైకోర్ట్ జడ్జి కాజ శరత్ సందర్శించారు. ఈ సందర్భంగా బుక్‌ఫెయిర్ కమిటీ అధ్యక్షులు కవి యాకుబ్, ప్రధాన కార్యదర్శి ఆర్.వాసు, ఉపాధ్యక్షులు బాల్‌రెడ్డిలు ఆయనను శాలువాతో సత్కరించి, మెమెంటో అందచేశారు. అనంతరం బాలల నృత్యాలను తిలకించిన కాజ శరత్ చేతుల మీదగా విద్యార్థులకు సర్టిఫికెట్లు అందచేశారు.

**పసునూరి పంచ్ కావ్య పుస్తక ఆవిష్కరణ:** డాక్టర్ పసునూరి రవీందర్ రచించిన పసునూరి పంచ్ కావ్యాన్ని ఓపెన్ యూనివర్సిటీ వైస్ ఛాన్స్‌లర్ ఘంటా చక్రపాణి ఆవిష్కరించారు. బుక్‌ఫెయిర్‌లోని కొంపెల్లి వెంకట్‌గౌడ్ వేదికపై గురువారం సాయంత్రం డాక్టర్ సంగిశెట్టి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆచార్య సూరేపల్లి సుజాత, రహమాన్, పాశం యాదగిరి, ఆచార్య శ్రవణ్ పాల్గొన్నారు.

## వాజ్‌పేయి సేవలు చిరస్థాయిగా నిలుస్తాయి : కిషన్‌రెడ్డి



సికింద్రాబాద్‌లో నిర్వహించిన సాంసద్ ఖేల్ మహోత్సవంలో పాల్గొన్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తదితరులు

**అడ్డగుట్ట,డిసెంబర్ 25 ప్రభాతవార్త:**
దేశానికి అనేక సేవలు అందించిన మహానుభావుడు వాజ్‌పేయి అని, రాజకీయాలకు అతీతంగా అన్నివర్గాల ప్రజలకు ప్రేమా,అప్యాయయతో ఉన్న మహా వ్యక్తి వాజ్ పేయి అని కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి పిలుపునిచ్చారు. సికింద్రాబాద్ ప్యాట్నీ ఎస్.వి.ఐటీ.కళాశాలలో పాల్గొన్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, ఎంపీ ఈటెల, బిజెపి శ్రేణులు సాంసద్ ఖేల్ మహోత్సవ్‌ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి పార్లమెంట్ నియోజకవర్గంలో క్రీడా పోటీలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమం నేటి నుంచి వచ్చే నెల 10 వరకు రిజిస్ట్రేషన్లు చేసుకోవాలన్నారు. క్రికెట్,కబడ్డీ,ఖోఖో,వాలీబాల్, అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించాలన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ అదేశాల మేరకు గురువారం సికింద్రాబాద్ ప్యాట్నీ చౌరస్తాలోని ఎస్.వి.ఐటీ అడిటోరియంలో నిర్వహించిన ఖేల్ మహోత్సవం వేడుకలకు కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి పాల్గొన్నారు.

# సైనస్‌తో ...సతమతం

- -వాతావరణ మార్పులతో రోగాలు
- -దగ్గు,జలుబు,తుమ్ములతో ఆసుపత్రుల బాట
- -కోఠి ఈఎన్‌టి ఆసుపత్రికి పెరుగుతున్న ఓపీ
- -రోజు 1500-2000మందికి పైగా రోగులు
- -చలికాలం అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్న డాక్టర్లు



**హైదరాబాద్, డిసెంబర్ 25,ప్రభాతవార్త:**
ఇటీవల ఒకనకసారిగా వాతావరణం మారిపోయింది. రోజంతా మబ్బుపట్టి...సన్నని గాలులతో చలిగజగజలాడిస్తుంది. ఉదయం 9-10దాటినా చలితగ్గడం లేదు. పిల్లల నుంచి పెద్దవరకు ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా ఇప్పటికే ఆస్తమా ..సివోడిపి తదితర శ్వాసకోస సమస్యలు ఎదర్కొంటున్న వారికి ఈచలి మరింత ఇబ్బంది పెడుతుంది. ఎక్కువగా అలర్జీలు దాడి చేస్తున్నాయి. వారం రోజులుగా ఆసుపత్రులకు వచ్చే వారిలో 15శాతం మంది వరకు అలెర్జిక్ రైనైటీతో బాధపడుతున్నారని వైద్యులు చెబుతున్నారు. ఎక్కువ మందిలో జలుబు, పొడి దగ్గు, ముక్కు కారటం, వరుసగా తుమ్ములు, కళ్లనుంచి నీరు కారడం, కళ్లలో దురద తదితర లక్షణాలు ఉంటున్నాయి. దీనినే అలెర్జిక్ రైటీస్‌గా భావించాలని వైద్యులు పేర్కొంటున్నారు. ఛాతిలో బరువు, ఆయసం, జ్వరం పిల్లికూతలు లాంటి లక్షణాలు ఉంటే ఆస్తమాగా భావించి వెంటనే వైద్యులను సంప్రదించాలి. ఈకాలంలో ఇంట్లో కూడా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. ధుమ్ము దూళి శుభ్రం చేసేటప్పుటు, బాత్‌రూంలో వాడే రసాయనాలు, అగర్‌బత్తీల పొగ పీల్చకుండా మాస్కు ధరించడం వల్ల అలర్జీల భారిన పడకుండా చూసుకోవచ్చునని పేర్కొంటున్నారు. సైనస్, అస్తమా సమస్యలు ఎదర్కొంటున్న వారు పల్లగా ఉన్న పండ్లు తింటే సమస్య మరింత పెరుగుతుందని చలికాలంలో జాగ్రత్తగా ఉండాలని వైద్యుల చెబుతున్నారు.

**ఈఎన్‌టి ఆసుపత్రిలో ఫేషెంట్ల రద్దీ..**

రోజురోజుకు తీవ్రమవుతున్న కచలికారణంగా వైరల్ ఫీవర్లు, ఎన్‌ఫెక్షన్లు, అలర్జీలతో కోఠి ఈఎన్టీ ఆసుపత్రికి రోగుల రద్దీ పెరుగుతుంది. రోజూ 1000మంది వరకు ఉండే ఓపి ఇటీవల 1500 నుంచి 2వేలవరకు ఉంటుంది. కోఠీ ఆసుపత్రికి సిటీనుంచే నల్గొండ, నిజామాబాద్, వరంగల్, మహబూబ్‌నగర్, అదిలాబాద్ జిల్లాలనుంచి కూడా పేషెంట్లు పెద్దఎత్తున వస్తున్నారు. దీంతో హాస్పిటల్‌లోని ఔట్‌పేషెంట్, బ్లాక్, ఇన్‌పేషెంట్ బ్లాక్‌లు నిండిపోయి కనిపిస్తున్నాయి. చిన్నారులకు అలర్జీ కారణంగా జలుబు వస్తుంటుందని ఈఎన్‌టి వైద్యులు చెబుతున్నారు. సైనస్, ఆస్తమా ఉన్న వాళ్లు చలికాలంలో మరింత జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్నారు.

**లక్షణాలను తెలుసుకోండిలా..**

సైనస్ లక్షణాలు ఎలా ఉన్నాయి? అవి ఎంత కాలం నుంచి ఉన్నాయి? అనే దాన్ని బట్టి చికిత్స ఉంటుంది. జలుబు, అలర్జీలను తగ్గించే మందులు, ముక్కు దిబ్బడను తగ్గించే డీకంజెస్టెంట్స్‌ను వాడటం ద్వారా ముక్కు రంధ్రాలను శుభ్రం చేయడంతో సైనస్ బాధలు తగ్గుతాయి. సైనస్‌తో బాధపడేవారు దాన్ని సాధ్యమైనంత త్వరగా తగ్గించుకుంటే మంచిదని ఆరోగ్య నిపుణలు చెబుతున్నారు. సైనస్ లక్షణాలను త్వరగా గుర్తించి, చికిత్స చేయించుకుంటే మంచిదని సూచిస్తున్నారు. నేసల్ ఎండోస్కోపీ విధానం ద్వారా ముక్కులో ఏదైనా అనాటామికల్ సమస్య ఉందేమో తెలుసుకోవాలి. సీటీ స్కాన్ ద్వారా సైనస్ ఇన్‌ఫ్లమేషన్ ను తెలుసుకొని చికిత్స చేయించుకోవాలి. సైనస్‌తో బాధపడేవారు వ్యాయామం లాంటివి చేస్తూ దుమ్ము, ధూళికి దూరంగా ఉండాలని నిపుణులు చెబుతున్నారు. అలాగే ఒత్తిడి లేకుండా చూసుకోవాలి. ఇలాంటి వాళ్లకు ఆవిరి పట్టడం వల్ల ప్రయోజనం ఉంటుంది. చిక్కగా ఉండే శ్లేష్మం పలుచగా మారుతుంది. వేడినీళ్లతో స్నానం చేయాలి.

## రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

**ఎల్.బి.నగర్, డిసెంబర్ 25 ప్రభాతవార్త:** రోడ్డు ప్రమాదంలో ఓ మహిళ అక్కడికక్కడే మృతి చెందింది. ఈ సంఘటన నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. నాగోల్ పోలీస్ ఇన్స్పెక్టర్ మహమ్మద్ మక్బుల్ జానీ తెలిపిన వివరాల ప్రకారం..కనేరా నగర్, మేడిపల్లికి చెందిన సపావత్ నారాయణ ఆయన భార్య అయిన సపావత్ పద్మ(38) తన స్కూటీ నంబరు టిజి 08 ఏకే 3893పై కుంట్లూరులోని నారాయణ కాలేజీలో చదువుతున్న తమ కూతురిని చూడటానికి వెళ్లి, తిరిగి ఇంటికి వస్తున్నారు. మార్గమధ్యలోని గౌరెల్లి లక్ష్మీనరసింహస్వామి రియల్ ఎస్టేట్ సమీపంలో ఒక గుర్తు తెలియని వ్యక్తి కారు నెంబరు టీజీ 07 హెచ్ జెడ్ 9732ను అతివేగంగా, అజాగ్రత్తగా నడిపి పద్మ వాహనాన్ని ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో పద్మ రోడ్డుపై పడిపోయి, తలకు తీవ్రమైన గాయాలతో రక్తంతో పడిపోయింది. ఈ సంఘటనను చూసిన స్థానికులు ఆమె దగ్గరికి వెళ్లి చూడగా ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. అదేవిధంగా ఆమె భర్తకు కూడా స్థానికులు సమాచారం ఇచ్చారు. ఆయన సంఘటన స్థలానికి చేరుకొని, తన భార్య రక్తపు మడుగులో రోడ్డుపై మృతదేహంగా పడి ఉండటం గమనించారు.

ఈ విషయ మై భర్త ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

## అభివృద్ధి పనులు ప్రారంభం



సిసి రోడ్డు పనులు ప్రారంభిస్తున్న కార్పొరేటర్ శ్వేత మధుకర్‌రెడ్డి

**సైదాబాద్, డిసెంబరు 25 ప్రభాతవార్త:** ఐఎస్ సదన్ డివిజన్ సరస్వతినగర్‌లో రూ.9.72లక్షల వ్యయంతో సిసి రోడ్డు, ఎస్‌బిహెచ్ ఆఫీసర్స్ కాలనీలో రూ.18.90లక్షల వ్యయంతో సిసి రోడ్లు, రూ.3.38లక్షల వ్యయంతో ఫుట్‌పాత్ నిర్మాణ పనులకు కార్పొరేటర్ జంగం శ్వేత మధుకర్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్వేత మాట్లాడుతూ నిర్మాణ పనుల్లో నాణ్యతను పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు జంగం మధుకర్‌రెడ్డి, అమర్నాథ్‌రెడ్డి, ఎస్‌బిహెచ్ ఆఫీసర్స్ కాలనీ కాలనీవాసులు నారాయణ రెడ్డి, శ్రీనివాస్ బాబు, రఘు, వాయునాథ్, మురళి, రాంప్రసాద్, సుధీర్, సరస్వతినగర్ కాలనీ వాసులు ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాస్, భాస్కర్‌రెడ్డి, మధు, రాఘవరావు, గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతా నిబంధనలతో ప్రమాదాల నివారణ
### -కార్పొరేటర్ రాజశేఖర్‌రెడ్డి



యు టర్న్ వద్ద రేడియం స్టిక్కర్ అతికిస్తున్న కార్పొరేటర్ రాజశేఖర్‌రెడ్డి

**సైదాబాద్, డిసెంబరు 25 ప్రభాతవార్త:** రోడ్డు భద్రతా నిబంధనలను ప్రతి ఒక్కరు విధిగా పాటించాలని లింగోజిగూడ డివిజన్ కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. సాగర్ రింగ్ రోడ్డు నుండి గ్రీన్ పార్క్ కాలనీ వరకు యు టర్న్‌లు, ప్రమాదాలు జరగడానికి ఆస్కారం ఉన్న ప్రాంతాల్లో స్థానికులు, వాహనదారులతో కలసి రేడియం స్టిక్కర్లను అతికించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత వేగంగా వాహనాలు నడపడం, మద్యం మత్తులో వాహనాలు నడపడం వల్ల వారితో పాటు ఇతరులు ప్రాణాలు కోల్పోతున్నారని అన్నారు. యు టర్న్‌ల వద్ద జాగ్రత్తలు పాటించక పోవడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. పాదచారులు, వాహనదారులు రోడ్డు భద్రతా నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు నివారించడానికి ఆస్కారముంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## యేసు క్రీస్తు జీవితం అందరికీ ఆదర్శం
### - పాస్టర్ సామ్యూల్ బాబు



బేతనియ బాప్టిస్ట్ చర్చిలో క్రిస్మస్ వేడుకలను నిర్వహిస్తున్న పాస్టర్ సామ్యూల్ బాబు తదితరులు

**మలక్ పేట, డిసెంబర్ 25, ప్రభాతవార్త:** ఏసుక్రీస్తు జీవితం అందరికీ ఆదర్శంగా నిలుస్తుందని బేతనియ బాప్టిస్ట్ చర్చి పాస్టర్ రెవరెండ్ సామ్యూల్ బాబు పేర్కొన్నారు. ముసారంబాగ్ కృష్ణ తులసి నగర్ లోని బేతనియా బాప్టిస్ట్ చర్చిలో చర్చి పాస్టర్ సామ్యూల్ బాబు ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సహనం, దార్శనికత, క్షమించే ఓర్పు మానవ సమాజానికి ఏసుక్రీస్తు చూపిన అద్భుతమైన శాంతి మార్గం అని వివరించారు. ప్రేమ కరుణ ద్వారా మానవాళి జీవితంలో ఆనందం, సంతోషాన్ని నింపిన ఏసుక్రీస్తు బోధనలు సదా అనుసరణీయమని పేర్కొన్నారు. ఏసుక్రీస్తు బోధనలు మంచి నడవడిక గురించి తెలియజేస్తాయని వివరించారు. విశ్వ మానవులకు ప్రేమ సౌభ్రాతృత్వం పంచిన ఏసుక్రీస్తు మార్గం ప్రతి ఒక్కరికి దిక్సూచిగా నిలుస్తుందని తెలిపారు. అదేవిధంగా చర్చిలో పలుభక్తి గీతాలను ఆలపించి వివిధ సంస్కృతి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో దైవ ప్రార్థన నిర్వహించారు .ఈ కార్యక్రమంలో పాస్టర్ షీలాడోరాతి భైరపోగు, రెవరెండ్ సైలస్ రెజినాల్డ్, సుమంత్ తదితరులు పాల్గొన్నారు

## లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో కౌకూర్ విద్యార్థుల ఘన విజయం



**నేరెడ్ మెట్, డిసెంబర్ 25,ప్రభాతవార్త :** లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో జాతీయ రికార్డు సాధించి కౌకూర్‌కు చెందిన నేషనల్ అకాడమీ ఫర్ డ్యాన్స్, మార్షల్ ఆర్ట్స్ అండ్ ఫిట్‌నెస్ సెషన్స్ అసోసియేషన్ విద్యార్థులు కొత్త చరిత్ర సృష్టించారు. హైదరాబాద్ ఆర్.ఆర్. జిల్లా సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో నవంబర్ 23, 2025న నిర్వహించిన"30 నిమిషాల్లో అత్యధిక రౌండ్‌హౌస్ కిక్‌లు (మావాషి గేరి)" ఈవెంట్‌లో ఈ రికార్డు నమోదైంది.విజన్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో దేశంలోని 10 రాష్ట్రాల నుంచి 927 మంది పాల్గొని మొత్తం 8,55,460 రౌండ్‌హౌస్ కిక్‌లు చేసి లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం దక్కించుకున్నారు. పాల్గొన్నవారి వయస్సు 8 సంవత్సరాల నుంచి 70 సంవత్సరాల వరకు ఉండగా, పసుపు బెల్ట్ నుంచి 7వ డాన్ బ్లాక్ బెల్ట్ స్థాయి వరకు ఉన్న మార్షల్ ఆర్టిస్టులు తమ ప్రతిభను చాటారు. ఈ జాతీయ రికార్డు సాధనలో అమైరా, బద్దూరి హేమామృత, రిషికా కుమారి, బైస్నబీ మహాపాత్ర, దుహిత రాయ్, రాగం షణ్ముఖ్, అల్లి లవిక్, అద్విక్ సింగ్, అపూర్వ, ప్రణవ్ ముకుంద, వొంగటి రితిక్ రెడ్డి, కొలుముల గవశిత్ ముధిరాజ్, శోభిత్ టీఎస్, మరియా థెరిసా, బి. అనంతు తో పాటు మాస్టర్ డాక్టర్ జి. విజయ్ కుమార్ కీలకంగా పాల్గొన్నారు.ఈ రికార్డు ఫలితాలను లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్ సర్టిఫైడ్ రచయిత, ఎడిటర్ వత్సల కౌల్ బెనర్జీ అధికారికంగా గురువారం ప్రకటించారు. ఈ ఘన విజయంతో కౌకూర్ ప్రాంతం జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిందని క్రీడా నిపుణులు తమ సంతోషం ను వ్యక్తం చేస్తున్నారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు



సఫిల్‌గూడలోని సెయింట్ పీటర్స్ చర్చ్, దుర్గానగర్‌లోని సీజీఎం చర్చ్, యాప్రాల్ బేతెల్‌లోని ఫెయిత్ చర్చ్‌లలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



క్రిస్టియన్ లైఫ్ సెంటర్ లో క్రిస్మస్ వేడుకలు నిర్వహిస్తున్న పాస్టర్లు ప్రభు చరణ్ ,వన్య ఇమ్మానుయేల్ తదితరులు




బాప్టిస్ట్ చర్చిలో ప్రత్యేక ప్రార్థన నిర్వహిస్తున్న భక్తులు, చిత్రంలో చర్చి అధ్యక్షులు లూకానంద రావు తదితరులు



లాలాగూడ బాప్టిస్ట్ చర్చి లో ప్రత్యేక ప్రార్థనా కార్యక్రమంలో పాల్గొన్న క్రైస్తవులు



రామంతాపూర్‌లో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్ ఎం.రజిత పరమేశ్వర్‌రెడ్డి తదితరులు




అంబేద్కర్ వాడలోని బిలీవియర్ చర్చ్‌లో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ సామ రమణారెడ్డి



చిన్నారులతో కలిసి క్రిస్మస్ కేకు కట్ చేస్తున్న మాజీ మేయర్ పారిజాత, మాజీ కార్పొరేటర్ ముత్యాల లలితా కృష్ణ తదితరులు



బాలాపూర్‌లోని యూనివర్సల్ బాప్టిస్టు చర్చిల కేకు కట్ చేస్తున్న జెరూసలేం మత్తయ్య తదితరులు



రామంతాపూర్ లూర్దుమాత చర్చిలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తదితరులు



హబ్సిగూడలోని జీప్సీ చర్చిలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న జిల్లా యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు కంది శ్రవణ్‌కుమార్‌రెడ్డి తదితరులు

## వాజ్ పేయి దేశానికి చేసిన సేవలు ఎనలేనివి



రామంతాపూర్‌లో మాజీ ప్రధాని వాజ్‌పేయి చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న కార్పొరేటర్ బండారు శ్రీవాణి తదితరులు



వాజ్‌పేయి చిత్ర పటం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ కార్పొరేటర్ సహదేవ్ యాదవ్



వాజ్ పేయ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ప్రసంగిస్తున్న కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి తదితరులు



అటల్ బిహారీ వాజపేయి శత జయంతి సందర్భంగా ఎస్.కే.డి నగర్ చౌరస్తా వద్ద వాజపేయి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న వనిపల్లి,సామ, లచ్చిరెడ్డి ,విష్ణువర్ధన్ రావు



ఉప్పల్‌లో జరిగిన మాజీ వాజ్‌పేయి జన్మదినం సందర్భంగా పండ్లు పంపిణీ చేస్తున్న బిజెపి మహిళా మోర్చ అధ్యక్షురాలు డా.శిల్పారెడ్డి, మార్సెని ఫణీందర్ తదితరులు



హస్తినాపురం డివిజన్‌లో భారతరత్న అటల్ బిహారీ వాజపేయి శత జయంతి సందర్భంగా వంద బి.జె.పి. జెండాలతో ర్యాలీ నిర్వహిస్తున్న సామ రంగారెడ్డి ,డివిజన్ బి.జె.పి. అధ్యక్షుడు ఎరుకల మల్లేష్ గౌడ్ తదితరులు



మాజీ ప్రధాని భారతరత్న అటల్ బిహారీ వాజపేయి శత జయంతి సందర్భంగా బి.ఎన్. రెడ్డి నగర్ డివిజన్ లో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న డివిజన్ బి.జె.పి.ప్రధాన కార్యదర్శి గంగం ప్రేమనాథ్ ,జైపాల్ రెడ్డి తదితరులు.



మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయి జయంతిని పురస్కరించుకుని హయత్ నగర్ లో కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ఆధ్వర్యంలో వాజ్ పేయి చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళ్లర్పిస్తున్న దృశ్యం



రామంతాపూర్ ప్రధాన రహదారిలో వాజ్‌పేయి చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న బిజెపి డివిజన్ అధ్యక్షుడు వంగాల సంతోష్‌గుప్త తదితరులు



వాజ్ పేయ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న చింతల సురేందర్‌యాదవ్, పంగ శ్యామ్‌కుమార్



వాజ్ పేయి చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న పవన్‌కుమార్



హబ్సిగూడలో వాజ్‌పేయి జయంతి కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ కక్కిరేణి చేతన, గడ్డం సాయికిరణ్, తిండేరు హన్మంతరావు తదితరులు



బాలాపూర్‌లో వాజ్‌పేయి జయంతి కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి నాయకులు కొలన్ శంకర్‌రెడ్డి, పోరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు

## తుర్కయంజాల్ సర్కిల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**తుర్కయంజాల్ డిసెంబర్25,ప్రభాతవార్త**

తుర్కయంజాల్ సర్కిల్ అభివృద్ధి చేయడమే లక్ష్యమని ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, తెలంగాణ రాష్ట్రం రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ మల్ రెడ్డి రామ్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం తుర్కయంజాల్ సర్కిల్ కమ్మగూడ లో 18వ వార్డు మాజీ కౌన్సిలర్. మరియు టీసీసీపీ సభ్యులు కాకుమాను సునీల్ ఆధ్వర్యంలో కమ్మగూడ 18వ వార్డు సీసీ రోడ్డు రూ, 25 లక్షలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తుర్కయంజాల్ సర్కిల్ ను ఎక్కడలేని విధంగా కాలనీలు అభివృద్ధి జరిగేలా ప్రణాళికలు రచించి వాటిని అభివృద్ధి చేస్తామని తెలియజేశారు. అదేవిధంగా కమ్మగూడ పరిధిలో బాల యేసు క్రిస్మస్ పండుగ వేడుకలు కేకు కట్ చేసి ఘనంగా జరిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సామా భీమ్ రెడ్డి, గుడ్లపల్లి ధనరాజ్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కొత్త కుర్మా మంగమ్మ శివకుమార్, 22వ వార్డు మాజీ కౌన్సిలర్ కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ కోసికె ఐలయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రేవెల్లి యాదగిరి, మేతరి దర్శన్, నారని శేఖర్ గౌడ్, పోలిశెట్టి ప్రేమ్ కమిషనర్ సత్యానారాయణ రెడ్డి, శ్యామల, మధుసూదన్ రెడ్డి, వెంకటేష్ యాదవ్, డాక్టర్ రాగ్య నాయక్,తదితరులు పాల్గొన్నారు



క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి

## మహోన్నత వ్యక్తి మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి

**-దేశంలో గొప్ప సంస్కరణలు తెచ్చిన ఘనత వాజ్ పేయి దే**

**-ఎల్‌బి నగర్‌లో వాజపేయ్ విగ్రహ ఆవిష్కరణలో పాల్గొన్న త్రిపుర గవర్నర్ ఇంద్రసేన రెడ్డి ,రామ్‌చందర్ రావు ,ఎంపి ఈటల రాజేందర్**

**మన్సూరాబాద్, డిసెంబరు 25 , ప్రభాతవార్త :** జాతీయ, గ్రామీణ రహదారుల విస్తరణతోనే దేశాభివృద్ధి సాధ్యమని ఆనాడే పునాది వేసిన మహోన్నత వ్యక్తి మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి అని త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేన రెడ్డి పేర్కొన్నారు. వాజపేయ్ జయంతి ని పురస్కరించుకుని రంగారెడ్డి జిల్లా బీజేపీ ఆధ్వర్యములో ఎల్బీ నగర్ లో ఏర్పాటు చేసిన వాజ్ పాయి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ ని స్థాపించి అంచలంచలుగా పార్టీ నిర్మాణం కోసం కృషి చేసిన గొప్ప నాయకుడు అని కొనియాడారు. దేశం లో అన్ని రంగాల్లో అభివృద్ధికి దోహదపడిన ఏకైక నాయకుడు వాజ్ పాయి అని పేర్కొన్నారు. ప్రధానిగా ఉన్నప్పుడు సీనియర్ సిటిజన్స్ కు అండగా ఉండి వారికి స్కీం లను ప్రవేశ పెట్టిన ఘనత ఆయనదే అని గుర్తు చేశారు. దేశం లో పాస్ పోర్ట్ లను సరళీకృతం చేసిన ఘనత వాజ్ పాయే అని కొనియాడారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామ్ చందర్ రావు మాట్లాడుతూ నాడు ప్రధానిగా ఉండి దేశం లో సు ప రి పాలన అందించిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. బీజేపీ సిద్ధాంతాలను అందరికీ చేరవ



వాజపేయి విగ్రహ ఆవిష్కరణలో గవర్నర్ ఇంద్రసేన రెడ్డి

చేసిన మహోన్నత వ్యక్తి వాజ్ పాయి అని పేర్కొన్నారు. మల్కాజ్ గిరి ఎంపీ ఈటెల రాజేందర్ మాట్లాడుతూ ప్రధాని పదవి తో పాటు మంచి కవి గా , రచయిత గా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న వ్యక్తి అని పేర్కొన్నారు. దేశం లో సెల్ ఫోన్ టెక్నాలజీ ని అభివృద్ధి చేయడంలో ఆయన కీలక పాత్ర పోషించారని అన్నారు. నాడు ఇద్దరం నేడు దేశమంతా బీజేపీ అని నమ్మిన గొప్ప నాయకుడు వాజపేయి అని కొనియాడారు. ఈ సందర్భంగా అతిథులు వాజ్ పేయ్ విగ్రహాన్ని ఆవిష్కరించారు . ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు వనెపల్లి శ్రీనివాస్ రెడ్డి, మాజీ అధ్యక్షులు సామ రంగారెడ్డి, కార్పొరేటర్లు కొప్పుల నర్సింహా రెడ్డి, వంగ మదుసూదన్ రెడ్డి, రంగా నర్సింహా గుప్తా, చింతల అరుణ , ప్రవీణ్ కుమార్, లచ్చిరెడ్డి , వెంకటేశ్వరరెడ్డి, నవ జీవన్ రెడ్డి, రాధ ధీరజ్ రెడ్డి, బీజేపీ నాయకులు నంబూరి విజయశ్రీ చౌదరి , మోరిశెట్టి సంతోష్ పాల్గొన్నారు.

## అందరి జీవితాల్లో వెలుగులు నిండాలి : ఉప్పల



నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఉప్పల శ్రీనివాస్‌గుప్తా

**ఎల్.బి.నగర్, డిసెంబర్ 25 ప్రభాతవార్త:** నూతన సంవత్సరంలో అందరి జీవితాల్లో కొత్త వెలుగులు నిండాలని టీపిసిసి ప్రధానకార్యదర్శి, అంతర్జాతీయ ఆర్యవైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్‌గుప్త పేర్కొన్నారు. నాగోల్‌లోని ఉప్పల శ్రీనివాస్‌గుప్త క్యాంపు కార్యాలయంలో జైవాసవి అన్నపూర్ణ ఆర్యవైశ్య సంఘము జైపురికాలనీ, బండ్లగూడ, నాగోల్, హైదరాబాద్ వారి నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భగా ఉప్పల శ్రీనివాస్‌గుప్త మాట్లాడుతూ పేద ఆర్యవైశ్య కుటుంబాలకు అండగా ఉంటానని అన్నారు. అర్హులైన వారికి రేషన్‌కార్డు మంజూరు చేయిస్తానని, రాజకీయంగా ఆర్థికంగా ఆర్య వైశ్యులు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జగిని అశోక్, యస్.అనిల్‌కుమార్, కె.సాయిరమేష్, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బాలాపూర్‌లో మహాపడి పూజ



బాలాపూర్ అయ్యప్ప సేవా సమితి మహాపడి పూజకు హాజరైన టిపిసిసి కార్యదర్శి యెల్మేటి అమరేందర్‌రెడ్డి

**సరూర్‌నగర్, డిసెంబర్ 25 ప్రభాతవార్త:** మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ సర్కిల్‌లోని బాలాపూర్ గ్రామంలోనున్న పురాతన శ్రీ సంతాన వేణుగోపాల స్వామి ఆలయ ఆవరణలోనున్న బాలాపూర్ అయ్యప్ప సేవా సమితి ప్రాంగణంలో గురువారం అయ్యప్ప స్వామి మహా పడి పూజ ఘనంగా జరిగింది. గ్రామానికి చెందిన మహా గురుస్వామి వంగేటి ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో ఈ పూజను నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన టిపిసిసి కార్యదర్శి యెల్మేటి అమరేందర్‌రెడ్డి అయ్యప్ప స్వామికి పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన ప్రభాకర్‌రెడ్డి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు గిర్కిట్టి కృష్ణంరాజుగౌడ్, జూకంటి సురేష్‌గౌడ్, గుండోజు వెంకటాచారి, గురవని శ్రీకాంత్, బద్దం మల్లారెడ్డి, అత్తాపురం సీతారాంరెడ్డి చిరంజీవి లాల్, కొంతం శ్రీనివాస్‌రెడ్డి, మాలాది తదితరులు పాల్గొన్నారు.

## నిధులు మంజూరుతో కార్పొరేటర్‌ను సన్మానించిన స్థానికులు



కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్న రాఘవేంద్రనగర్ కాలనీ వాసులు

**నాచారం, డిసెంబర్ 25 ప్రభాతవార్త :** నిధులు మంజూరు తో కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్‌ను స్థానికులు ఘనంగా సన్మానించారు. రాఘవేంద్ర నగర్ లోని జాన్సన్ గ్రామర్ స్కూల్ వద్ద రోడ్డు వేయాలని గత కొద్ది రోజులుగా కాలనీవాసులు కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేఖర్ కు వినతి పత్రం అందజేశారు.రూ 34 లక్షల రూపాయలతో కాంచన గ్రామర్ స్కూల్ వద్ద సిమెంట్ రోడ్డు నిర్మించడానికి నిధులు మంజూరు చేయించినందుకు నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ కు కృతజ్ఞతలు తెలియజేసి శాలువాతో సత్కరించిన కాలనీవాసులు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ నిధులు మంజూరయ్యాయని 15 రోజుల్లో టెండర్ పనులు పూర్తి చేసి తొందర్లోనే రోడ్లు వేయిస్తామని హామీ ఇవ్వడం జరిగింది.అలాగే వర్షపు నీరు కూడా నిలవకుండా ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది.కార్యక్రమంలో ముత్యం రెడ్డి, రాంబాబు, నూనె ప్రకాష్, సిహెచ్ రమేష్, ఎండి హాఫీస్ ఉద్దీన్, షేక్ మహమూద్, ఎండి జాంగిర్, రాజేందర్, రాంబాబు పాల్గొన్నారు.

## రోగులకు పండ్లు పంపిణీ

**రామంతాపూర్, డిసెంబరు 25 ప్రభాతవార్త :** మాజీ ప్రధాని వాజ్‌పే యి జయంతి సంద ర్భంగా రామంతాపూర్ లోని హోమియోపతి ఆసుపత్రిలో శివాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం పండ్లు పంపిణీ చేశారు. కార్యక్ర మంలో శివాజీ యూత్ అసోసియేషన్ ఫౌండర్ అధ్యక్షులు తిండేరు హనుమంతరావు, హోమియోపతి ఆసుపత్రి ప్రిన్సి పల్ డా.లింగరాజు, శివాజీ యూత్ అసోసియేషన్ అధ్యక్ష లు వార్ల బాలరాజు, సలహాదారులు మాలకొండా రెడ్డి, రామేశ్వర్‌జీ, కొండేరు స్రవంతి, సోమ శ్రీనివాసులు, శ్రీనివాస్ రెడ్డి, వీరా రెడ్డి ప్రవీణ్, వివేకానంద యూత్ అసోసి యేషన్ సభ్యులు వీరేందర్ గుప్తా పాల్గొన్నారు.



బోడుప్పల్ సర్కిల్‌లో రాజలింగం ఫేస్1 క్రికెట్ అకాడమీ ప్రారంభిస్తున్న కొత్త కిషోర్ గౌడ్, బొమ్మక్ సాయికిరణ్, మైపాల్ రెడ్డి, హెడ్ కోచ్ ప్రవీణ్ తదితరులు